# Entrepreneurship Development Program( EDP) for SC Farmers & youth in Fisheries sector

SAKVK, Gaddipally organized training Programme on Entrepreneurship Development Program( EDP) for SC Farmers & youth in Fisheries sector in Telangana state sponsored by NFDB, Hyderabad under PMMSY( SC SP) through CIPS which lasts upto 15 days was inaugurated on 27/07/2022 by Smt. Pendem Sujatha, MPP Garidepally mandal attended as chief guest and addressed the participants. She advised the participants to utilize EGS for construction of fish ponds after completing the training and also suggested to go for value addition and marketing of fish. Further she advised trainees to takeup fishery as an entrepreneurial activity for getting self employment B. Lavakumar, Senior Scientist & Head I/c briefed about the 15 days training schedule and importance of skill training for increasing the fish production in the state of Telangana. KVK SMS's A. Kiran, Ch. Naresh, D. Naresh, T. Madhuri and D. Adarsh, N.Sugandhi and 30 participants from various mandals attended the program. Later in the evening session B. Lavakumar took the session on scope of fisheries in Telangana state and its opportunities.




Entrepreneurship Development Programme for
Scheduled Caste (sc) Communities in Fisheries Sector in Telangana State
(Batch-5)
Sponsored by
eries Development Board
Under
Mantri Matsya Sampada Yojana
(PMMSY)
Public Systems (CIPS)
2022 to 10th August 2022
KVK-60
KVK-33


శ్రీ అరబిందో గ్రామీణాభివృద్ధి సంస్థ
కృషి విజ్ఞాన కేంద్రం (ICAR) - గడ్డిపల్లి
స్వాగతం - సుస్వాగతం

**Press Clippings**

# చేపల పరిశ్రమపై యువతకు శిక్షణ

గరిడేపల్లి – జ్యోతిన్యూస్




యువత చేపల పెంపకంపై శిక్షణను పొంది మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలనీ గరిడేపల్లి ఎంపీపీ పెండేం సుజాత శ్రీనివాస్ అన్నారు. కేవీకే గడ్డిపల్లిలో షెడ్యూల్డ్ కులాలకు చెందిన ఔత్సాహిక యువతకు జాతీయ మత్స్య అభివృద్ధి మండలి, ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం వారి ఆర్థిక సహకారం మరియు సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్టమ్ హైదరాబాద్ వారి సంయుక్త సహకారంతో నిర్వహిస్తున్న 15 రోజుల శిక్షణ కార్యక్రమం అయిదో బ్యాచ్ ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిధిగా పాల్గొని శిక్షణను ప్రారంభించి యువతనుద్దేశించి ప్రసంగించారు. యువ త వృత్తి నైపుణ్యత శిక్షణ పొంది చేపల పెంపకం చేపట్టడం, చేపల మార్కెటింగ్ మొదలగు అంశాలలో ఉపాధిని పొంద వచ్చునన్నారు. జిల్లాలో ప్రస్తుతం నీటి వనరులు సమృద్ధిగా ఉండడంతో యువత మంచి నీటి చేపల పెంపకంపై ఆసక్తి చూ పిస్తు న్నారని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు హెడ్ బి. లవకుమార్ అన్నారు. 15 రోజుల పాటు నిర్వహించే మ త్స్య పరిశ్రమలో చేపల పెంపకం యాజమాన్యం, పట్టుబడి, విలువాధారిత ఉత్పత్తుల తయారీ, క్షేత్ర సందర్శన తదితర నిర్వహించ బడే అంశాల మరియు వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా యువత చేపల పరిశ్రమలో ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్ర వేత్తలు నరేష్, ఏ. కిరణ్, డి. నరేష్, డి. ఆదర్శ్ , టి. మా ధురి ఎన్. సుగంది మరియు జిల్లాలోని వివిధ గ్రామాలకు చెంది నమత్స్య రైతులు,యువత పిడమర్తి నాగరాజు, సురేందర్, పులి వెంకన్న, కాంపటి సైదులు, రమేష్, బేబీ, మౌ నిక, త్రివేణి, రోహిణి, ప్రియాంకలతో పాటు 30 మంది పాల్గొన్నారు.

# మత్స్య సంపద అభివృద్ధికి యువత కృషి చేయాలి

## ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్

గరిడేపల్లి, జూలై 27 : మత్స్య సంపద అభివృద్ధికి యువత కృషి చేయాలని ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్ కోరారు. మండలంలోని గడ్డిపల్లి కేవీకేలో షెడ్యూల్ కులాలకు చెందిన ఔత్సాహిక యువతకు చేపల పెంపకంపై 15రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభోత్సవానికి బుధవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. శిక్షణలో నేర్చుకున్న విషయాలు తప్పక ఆచరించడంతో చేపల పెంపకంలో మంచి లాభాలు పొందవచ్చన్నారు జిల్లాలో ప్రస్తుతం నీటి వనరులు సమృద్ధిగా ఉన్నందున యువత చేపల పెంపకం చేపట్టి స్వయం ఉపాధి పొందవచ్చునని కేవీకే ఇన్‌చార్జి పీసీ లవకుమార్ సూచించారు. అనంతరం చేపల పెంపకంలో చేపట్టాల్సిన పద్ధతులు వివరించారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు సీహెచ్.నరేశ్, కిరణ్, డి.నరేశ్, ఆదర్శ్, మాధురి, సుగంధి, జిల్లాలోని పలు గ్రామాలకు చెందిన 30 మంది యువత పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ పెండెం సుజాతాశ్రీనివాస్‌గౌడ్

# యువత చేపల పెంపకం పై శిక్షణ ను పొంది మత్స్య సంపద అభివృద్ధికి కృషి చేయాలి ః ఎంపీపీ సుజాత శ్రీనివాస్




**గిరిజన సంస్కృతి హుజూర్ నగర్ జూలై 27ః** కేవీకే గడ్డిపల్లి లో షెడ్యూల్డ్ కులాలకు చెందిన యువతకు జాతీయ మత్స్య అభివృద్ధి మండలి ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకం వారి ఆర్థిక సహకారం మరియు సెంటర్ ఫర్ ఇన్నోవేషన్స్ ఇన్ పబ్లిక్ సిస్టమ్ హైదరాబాద్ వారి సంయుక్త సహకారం తో నిర్వహిస్తున్న 15 రోజుల శిక్షణ కార్యక్రమం అయిదో బ్యాచ్ ప్రారంభ సమావేశానికి ముఖ్య అతిధిగా గరిడేపల్లీ ఎంపీపీ పెండేం సుజాత శ్రీనివాస్ పాల్గొని శిక్షణ ను ప్రారంభించి యువత ను ద్దేశించి ప్రసంగిం చారు. యువత వృత్తి నైపుణ్యత శిక్షణ పొంది చేపల పెంపకం చేపట్టడం చేపల మార్కెటింగ్ మొదలగు అంశాలలో ఉపాధి ని పొందవచ్చునని అన్నారు. జిల్లాలో ప్రస్తుతం నీటి వనరులు సమృద్ధిగా ఉండడంతో యువత మంచి నీటి చేపల పెంపకం పై ఆసక్తి చూపిస్తున్నారని కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ మరియు హెడ్ బి లవకుమార్ అన్నారు . తదుపరి 15 రోజుల పాటు నిర్వహించే మత్స్య పరిశ్రమలో చేపల పెంపకం యాజమాన్యం, పట్టుబడి విలువదారిత ఉత్పత్తుల తయారీ, క్షేత్ర సందర్శన తదితర నిర్వహించ బడే అంశాల మరియు వృత్తి నైపుణ్య శిక్షణ ద్వారా యువత చేపల పరిశ్రమలో ఉపాధి మరియు స్వయం ఉపాధి అవకాశాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమం లో కేవీకే శాస్త్రవేత్తలు సిహెచ్. నరేష్, ఏ. కిరణ్, డి. నరేష్, డి. ఆదర్శ్, డా.టి. మాధురి ఎన్.సుగంది మరియు జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన మత్స్య రైతులు యువత పిడమర్తి నాగరాజు, సురేందర్, పులి వెంకన్న కాంపటి సైదులు, రమేష్, బేబీ, మౌనిక, త్రివేణి, రోహిణి, ప్రియాంకలతో పాటు 30 మంది పాల్గొన్నారు.